# చరిత్ర పురుషుడు యేసు, ప్రజలు విశ్వసించే యేసు ఒక్కడేనా? కార్యక్రమం 2.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** చరిత్ర పురుషుడు యేసును గురించిన చర్చ నేడు ప్రజలలోను, విద్యాలయాలలోను ఓకే ముఖ్యాంశంగా మారి, Time, News Week, U. S. News & World Report వంటి అనేక మాగజైన్లలో ప్రముఖంగా ఈ చర్చలు ముద్రించబడుతున్నాయి. అంతేకాక, 'Media Jesus Seminar' అనబడే ఒక స్వేచ్ఛా వాదుల బృందం ప్రచురిస్తున్న అనవసరమైన సంగతులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నది. క్రొత్త నిబంధన పండితులలో ఈ బృందానికి చెందిన స్వేచ్ఛా వాదులు చాలా తక్కువగా ఉన్నారు.

చరిత్ర పురుషుడైన యేసుకు సంబందించిన చిక్కు ప్రశ్నలను ఈ రోజు లోతుగా పరిశీలించి మాత పక్షపాతం లేని ఆధారాలలోను, క్రొత్త నిబంధనకు సంబంధించిన ఆధారాలలోను చరిత్ర పురుషుడు యేసు, క్రైస్తవులు విశ్వసిస్తున్న యేసు అని నిరూపించే అనేక చరిత్ర సత్యాలను ఈ కార్యక్రమంలో వివరించబోతున్నాము.

ఈనాటి మన అతిధి ప్రపంచ ప్రఖ్యాత వేదాంతి 'హిస్టోరికల్ జీసస్' పుస్తక రచయిత డా. గేరి హెబర్ మాస్. ఈయన మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నుండి Ph.D అందుకున్నారు. ఆక్స్ఫర్డ్, ఇంగ్లాండు, ఇమ్మానుయేలు కళాశాల నుండి రెండవ డాక్టరేట్ అందుకున్నారు. డా. హెబర్ మాస్, లిబర్టీ విశ్వవిద్యాలయము లోని ఫిలాసఫీ మరియు థియోలాజీ శాఖకు ఛైర్మన్ గా ఉన్నారు. యేసు క్రీస్తు జీవితాన్ని గురించి ఈయన వ్రాసిన వందకు మించిన వ్యాసాలు ప్రముఖ పండిత జర్నళ్లలో ప్రచురితమైనాయి.

నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో ఏకీభవించండి. పురాతన చరిత్ర పురుషుడు యేసు జీవితాన్ని కూడా ఎందుకు అమితంగా పరిశీలించారో తెలుసుకోండి.

++++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం, ప్రస్తుతం జీసస్ సెమినార్ సంస్థలోని స్వేచ్ఛా వాద పండితులు యేసు గురించిన సాంప్రదాయక విశ్వాసాలను ఎదిరిస్తున్నారు. యేసు క్రీస్తు దేవుడని ఇకపై మంచిది కాదంటున్నారు. యేసు క్రీస్తు

సమాధిలోనుండి లేవనేలేదన్నారు. క్రొత్త నిబంధన గ్రంధాలు యేసును గురించిన చరిత్ర అంశాలను కాక ఆదికాలపు క్రైస్తవ విశ్వాసాలను మాత్రమే తెలుపుతున్నాయన్నారు. ఐతే జీసస్ సెమినార్ పండితులు చెబుతున్నట్లు కాక సాంప్రదాయక క్రైస్తవ విశ్వాసాలను ధృవీకరించే చరిత్ర పరమైన సమాచారం క్రొత్త నిబంధనలోపలను వెలుపలను, అధిక మోతాదులో కనుగొనబడింది. మన అతిధి వేదాంతి డా. హేబెర్ మాస్ గతంలో నాస్థికుడుగా ఉన్నాడు. ఐతే మిచిగాను రాష్ట్రములో Ph.D. చేస్తున్న కాలంలో పట్టించుకోకుండా ఉండటానికి వీలులేనంత బలమైన చరిత్ర ఆధారాలు యేసును గురించి ఉన్నవని గుర్తించాడు. ఆయన మాటలను వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** గతవారం కార్యక్రమంలో, మొదటి కొరింథీ 15 వ అధ్యాయంలో పౌలుమాత విశ్వాసాన్ని గురించి తలిపిన సంగతులను విన్నాము. చరిత్ర పురుషుడు ఆపొస్తలుడైన పౌలు చేసిన బోధలలో, ఇది అతిముఖ్యమైన అంశమని బలంగా చెప్పగలము నిజమే, ఈ బోధలు చరిత్రలో యేసుకున్న స్థానంపై తమ ప్రభావాన్ని చెపుతున్నాయి.

గతవారం మేము చెప్పిన సంగతులివి. సిలువ మరణంతోటి ప్రారంభించి ఇరవై ఐదేళ్ల కాలాన్ని లెక్కిస్తే క్రీ. శ. 30; మొదటి కొరింథీ రచన 55 - 57 తో ఇది ముగిస్తుంది. అనగా ఇక్కడ ఇరవై ఐదేళ్లు ఉన్నవి. పౌలు మొదటి కొరింథీ 15:1 లో సువార్తను మీకు తెలుపుతున్నానని అన్నాడు. ఇది దాదాపు క్రీ. శ. 51లో. అనగా 20 సంవత్సరాలన్ని తగ్గించాం. తర్వాత మొదటి కొరింథీ 15:3 లో నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించానన్నాడు. పౌలుకు ఈ ఉపదేశం పేతురు, యేసు సోదరుడైన యాకోబుల వద్దనుండి యెరూషలేములో లభించిందని గలతీ పత్రిక మొదటి అధ్యాయం 18 వచనమును బట్టి గమనించగలం. అది క్రీ. శ. 35 సిలువ మరణం నుండి కేవలం ఐదేళ్ల తర్వాత పౌలు యెరూషలేముకు వెళ్ళినట్లైతే, దానికి ముందే సువార్త ఒకరి వద్ద ఉన్నది.

దీన్ని గురించి మనం లోతుగా రెండు నిమిషాలు చర్చించుకుందాం. గత వారపుప్రశ్నను గురించిన ఒక ముఖ్యాంశం: క్రైస్తవ విశ్వాస వ్యాప్తిని పౌలు ప్రారంభించలేదని మనకెలా తెలుసు? మొదటి కొరింథీ 15:3 లో నాకియ్యబడిన ఉపదేశాన్ని మొదట మీకు మీకప్పగించానన్నాడు. నాకు ఇవ్వబడిన ఉపదేశముని చెప్పాడు. ఆ ఉపదేశం నా వద్దనుండి రాలేదన్నాడు. నాకు ఇతరులు ఇచ్చిన ఉపదేశానికి ప్రాధాన్యత నిచ్చి దానిని మీకు అప్పగించానన్నాడు. అతడు సువార్తను పేతురు యాకోబుల దగ్గరనుండి అందుకున్నట్లైతే, అది పౌలు యొక్క సొంత సువార్త కాదని, అది సంఘములో సువార్తను ప్రకటించిన ప్రముఖులు పేతురు, యేసు సోదరుడు యాకోబుల యొద్ద నుండి అది వచ్చిందని గ్రహించాలి.

ఐతే పౌలు చెప్పినది నిజమేనా? వాస్తవాలకిది అనుగుణ్యంగా ఉన్నదా? చూడండి, మనం మొదటి కొరింథీ 15:3 ను చూస్తే - ఈ అనుగుణ్యత తెలుస్తుంది. క్రొత్త నిబంధన పండితులందరు ఏకాగ్రీవంగా అంగీకరించిన ఒక సంగతిని ఇక్కడ తెలుపుతున్నాను. పౌలు ప్రజలకు బోధిస్తున్న పారంపర్య మాత సిద్ధాంతము. అనగా మరొక విధంగా చెబితే పౌలు

అంగీకరిస్తున్న అంశం - పౌలు తన బోధకు వాడిన ప్రశ్నోత్తర విధానాన్ని మరొకరి వద్దనుండి అందుకున్నానని చెప్పాడు. అది మూడవ వచనంలో మొదలై ఐదు వరకు వెళ్తున్నదని కొందరు ఏడు వరకు వెళ్తున్నదని కొందరు తలుస్తున్నారు.

అంశాన్ని చెబుతున్నాను. ఇది పౌలు సొంత సువార్త కాదని తెలిపే అనేక సంగతులున్నవి. అతడు దేన్ని గురించి ఖచ్చితంగా చెబుతున్నాడో మనకు తెలుస్తున్నది. కనుక, ఈ ఉపదేశాన్ని మరొకరి వద్దనుండి తీసుకున్నాడని నమ్మవలసిందే. మనకెలా తెలుసు? పౌలు చెప్పిన కొన్ని మాటలిక్కడున్నాయి. మూడవ దినాన, అని పౌలు తర్వాతెన్నడూ చెప్పలేదు. కనుక, దీనిని మరొకరు అతనికిచ్చారని, సొంతంగా కల్పించి చెప్పడం లేదనీ గ్రహించగలం. అతడు విని మరొకరికి చెప్పాడు ఇది పౌలు సొంత మాటలు కావు. పేతురును కేఫా అన్నారు. జర్మను క్రొత్త నిబంధన పండితుడు జెరెమియాస్, ఆదిలో, పేతురు పేరు అరమాయికు భాషలో, కేఫా అయ్యుండవచ్చు నని వాదిస్తున్నాడు. కనుక, ఆ సువార్త పౌలు కంటే ముందే వచ్చింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే జీసస్ సెమినార్ లోని కొందరు పండితులు అపోస్తలుడైన పౌలే, యేసు క్రీస్తు విశ్వాసాన్ని ప్రారంభం చేసాడంటున్నారు. అనగా, యేసు క్రీస్తు దేవుడని, పౌలు కథను కల్పించిచెప్పాడని అంటున్నారు. దానికి ముందు ఈ సువార్త చెప్పబడలేదన్నారు. పౌలు క్రైస్తవ్యాన్ని గాని లేక క్రైస్తవ విశ్వాసపు క్రీస్తును గాని కనుగొనలేదని నిరూపించే చరిత్ర సత్యాలను డా. హెబెర్ మాస్ తెలుపుతున్నాడు.

**డా. గేరి హెబెర్మాస్:** సరే, పౌలు రెండు ముఖ్యమైన సంగతులను తెలిపాడు. "నాకియ్యబడిన ఉపదేశాన్ని మీకప్పగించాను - మొదట మీ కప్పగించాననే మాట నాకెంతో నచ్చింది". నేను బోధించదగిన అంశాలలో ఇదే ముఖ్యమైన అంశమని చెప్పాడు. దాన్ని మీరంగీకరిస్తే రక్షింపబడతారు. అంగీకరించకుంటే రక్షింపబడరని చెప్పాడు. కనుక ఇదే ముఖ్యమైన అంశం.

ఐతే ఆ సువార్త నాది కాదన్నాడు. కనుక పౌలు దాన్ని కనుగొన లేదు దీన్నే మనం గమనించాలి. సువార్తను ఇతరులకు ప్రకటిస్తున్న పౌలు, మరొకరి వద్ద నుండి దాన్ని తీసుకున్నాడని తెలుస్తున్నదా? అనగా వినిన సువార్తను ఇతరులకు చెబుతున్నాడు. అది అతడి సొంత సువార్త కాదు. ఈ వచనాల్ని జాగ్రత్తగా గమనిస్తే ఇది పౌలు సొంత సువార్త కాదని తెలిపే అనేక సూచనల్ని చూడగలం.

ఉదాహరణకు, క్రీస్తు మన పాపముల నిమిత్తం మృతిపొందెను. సమాధి చేయబడెననే వచనం పౌలు సమాధి చేయబడెననే మాటను తర్వాత ఎన్నడూ వాడలేదు. గత వారం నేను చెప్పినట్లుగా, పౌలు ఎల్లప్పుడూ, క్రీస్తు దైవత్వం, మరణం, పునరుత్తానమనే మాటలనే తన పత్రికలలో వాడాడు. సమాధి అనే మాటను వాడలేదు. కనుక పౌలు చెప్పిన మాటలిక్కడ ఉన్నాయి.

మరొక సూచన పేతురు పేరు కేఫా, పౌలు కూడా పేతురును కేఫా అనే రాశాడు. ఐతే, పేతురును పేతురుగానే అందరికీ తెలుసు జర్మన్, క్రొత్త నిబంధన పండితుడు జెరెమియాస్ కేఫా అనేది అరమాయికు భాషలో పేతురు అనేందుకు ఇది సూచన అని తలంచాడు.

క్రొత్త నిబంధనను సమర్థించే యూదా పండితుడు ఫీనెహాసు లపిడే, ఇది పారంపర్యంగా క్రింది తరాల వారికివ్వబడిందనే సూచనలున్నాయని చెప్పాడు.

ఉదాహరణకు ఈ ముప్పేటల వాక్య భాగాన్ని పరిశీలించండి. మధ్యన విరామ లేకుండా మూడు సంగతులను చెప్పాడు. ఊపిరి పీల్చుకోకుండా ఈ పెద్ద వాక్యాన్ని చెప్పి ముగించాడు. "క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను. సమాధి చేయబడి, లేపబడి, ప్రజలకు కనబడెను". హెబ్రీ కథనం ఈలాగున ఉంటుందని లపిడే చెబుతున్నాడు.

ఇచ్చిన సువార్తను అందుకోవడమనేది పారంపర్యంగా అందించడాన్ని తెలుపుతుంది. అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితినని, మొదటి కొరింథీ పదకొండవ అధ్యాయంలో పౌలు మరలా చెప్పాడు. ఇలా, నాలుగైదు సందర్భాలు ఈ సువార్త పౌలు సొంతం కాదని సూచిస్తున్నాయి.

మాత సిద్ధాంతాన్ని లేక పారంపర్యాచారాన్ని ఎలా గుర్తిస్తారు? దీన్ని రెండు చక్కని వాక్యభాగాలలో చూడగలమని పండితులన్నారు. ఇది అంత్య ప్రాసతో చక్కగా ముగిసే ఆంగ్ల పద్యం కాదు. ఐతే మొదటి శతాబ్దం యూదా ప్రేక్షకుల ముందు ఇది నియమ బద్ధంగా జరిగింది. దీన్ని యేసు ప్రత్యేక్షతలలో చూడగలం, యేసు మొదట పేతురుకు కనిపించాడు. తర్వాత పన్నెండు మందికి, తర్వాత ఐదువందల మందికి, తరువాత మరొక వ్యక్తికి, యాకోబుకు కనిపించాడు. తర్వాత మరొక బృందానికి కనిపించాడు. ఇది ఒక క్రమబద్ధంగా ప్రశ్నోత్తర విధానంలో ఉన్నది.

గత వారం ఒక సంగతి చెప్పాను. ఆ ప్రాంతంలో నివసించే పాలస్తీనీయులు, లేక యూదులలో 90 శాతం చదువులేనివారు. పుస్తకాల్ని చదవలేరు. చదువులేని పామరులకు ఈ పామరులకు ఎంత ముఖ్యమైన ఈ ఉపదేశాన్ని మీరు ఎలా అప్పగించగలరు? క్రమ బద్ధంగా చెపితే, వారు దాన్ని కంఠోపాఠంచేసి మరలా చెప్పగలరు. అందుకే ఈ వాక్యభాగాలు సిద్ధాంత పాఠంగా ఉన్నాయి. ఇక్కడ పౌలు తన ఉపదేశంలోని ముఖ్యాంశాలను ప్రజలకు బోధిస్తూ, నేను మీకు ఉపదేశిస్తున్న సువార్త నా సొంతం కాదని అతడు చెబుతున్నాడు.

కనుక కొన్ని సంగతులను మనం మరల పరిశీలించాలి. అతడి మొదటి సందేశం యొక్క ప్రాధాన్యత; కొన్ని సంగతులను గ్రహించాం. క్రీ. శ. 30 లో యేసు మరణించిన కాలం వరకు మనం వెనక్కు వెళ్లాం. ఇది పౌలు సువార్తకాదు. కనుక క్రొత్త నిబంధన సందేశాన్ని కనుగున్నది అపోస్తలుడైన పౌలు కాదు.

మొదటి కొరింథీ 15:11, ఈ అంశాన్ని మనం గత వారం గమనించాం. నేనైననేమి వారైననేమి, ఆలాగుననే మేము ప్రకటించుచున్నాము, ఆలాగుననే మీరును విశ్వసించితిరి. మేము అనగా అపోస్తలులు. వారు చెబుతున్న బోధనైనా

వినండి, మా బాధనైనా వినండి. అందరం ఒకే సందేశాన్ని బోధిస్తున్నాం. దేనిని గురించి? సువార్తను గురించి, పునరుత్థాన ప్రత్యక్షతలను గురించి.

నేను దీనిని కల్పించి చెప్పడం లేదు. దీన్ని మరొకరి వద్దనుండి అందుకున్నాను. నాకియ్యబడిన ఉపదేశాన్ని మీకు అప్పగించాను. పదకొండవ వచనం: నేనైననేమి వారైననేమి, మేము ప్రకటించుచున్నాము, మీరును విశ్వసించితిరి. శిష్యుల నడగండి. నేను చెపుతున్న సంగతులనే వారూ చెపుతారు. నేనిస్తున్న సువార్తనే, వారూ ఇస్తారని పౌలు అంటున్నట్లున్నది.

ఐతే ఈ సందేశం మేమిటి? వెనుకటి వచనాలను చూడండి. ఇది సువార్త, సమాధి గెలిచిన క్రీస్తును గూర్చి ఇక్కడ ముఖ్యంగా తెలియచేస్తున్నాడు. నేను వారి వద్దకు వెళ్లి మాట్లాడాను నా వద్దనున్న సువార్త వారి వద్దనూ ఉన్నది. వారు నాతో మాట్లాడారు నన్ను అభినందించారు. ఇప్పుడు గలతీ రెండవ అధ్యాయం.

ఇందుకే చరిత్రలో ఇప్పుడు మనమున్న ప్రత్యేకమైన స్థానంలో మనం చేతులు చాచి పౌలు చెబుతున్న దానిని తాకగలం, ఇవి చరిత్రలో అన్ని కాలాలకు అనుగుణ్యమైన సందేశాలు. ఇవి వ్రాత ప్రతులు. ఇతడు అధికారంతో బోధించే వ్యక్తి ఇక్కడ మనకొక కాలక్రమ మున్నది. ప్రజలారా, ఈ కాలక్రమమును నిర్ణయించింది ఒక సువార్తికుడు కాదు, ఇది అధిక భాగం సువార్తను వ్యతిరేకించే విమర్శక వేదాంతంలోనుంచి వచ్చింది. ఆ సిద్ధాంతంలో కొన్నిటిని వాడుకుంటే, మన విశ్వాసానికి ముఖ్యాంశాలైన, క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానం విషయంలో నాకు బలమైన ఆధారం లభిస్తున్నదని అనుకుంటున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మీరొక విద్యార్థి అనుకోండి, క్రొత్త నిబంధనలోని సంగతులను కల్పిత కథలు, అభూతకల్పనలు అనేమాటను మీరు ఎన్నిసార్లు విని ఉంటారు? ఐతే ఆ మాట నిజంకాదు. బలమైన చరిత్ర అంశాలతో వ్యవహరిస్తున్నామని పండితులెందుకు తలుస్తున్నారో వివరిస్తూ డా. హెబెర్ మాస్ మూడు కారణాలనిచ్చాడు. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** మనమిప్పుడు కొంచము వెనక్కు వెళ్లి మొదటి కొరింథీ 15 లోని వాక్యభాగపు ప్రాధాన్యతను కొంచం లోతుగా గమనిద్దాము. పౌలు క్రీ. శ. 35 ప్రాంతములో యెరూషలేము నగరానికి వెళ్ళినప్పుడు - గలతీ 1:18, పేతురును యేసు క్రీస్తు సహోదరుడైన యాకోబును అక్కడ కలుసుకున్నాడు. ఇక్కడ రెండు ముఖ్యమైన సత్యాలను స్పష్టంగా చూపించే ఆది కాలపు సంగతులను మనం జాగ్రత్తగా గమనించాలి.

మొదటిగా ఈ సమాచారం చాలా పాతది. ఇతర గ్రీకు - రోమను భాగములను గమనిస్తేనే కాని ఇదెంత పాతదో గుర్తించలేము. లివీ తనకంటే అనేక వందల ఏళ్లకు ముందు జరిగిన సంగతులను రాశాడు. ఆ సంఘటనలలో పాలు పంచుకున్న పౌలు ఐదేళ్ల తరువాత దాని గురించి వ్రాసాడు. ఇతరులకు కూడా సువార్త ముందే లభించింది. కనుక మనం ఇక్కడ కాల వ్యత్యాసాన్ని చాలా భాగం తగ్గించివేశాము.

రెండవదిగా, ఇక్కడ ఒక ప్రత్యక్ష సాక్షి కథనాన్ని చూస్తున్నాము ప్రత్యక్ష సాక్షుల కథనాలను ఎలా తెలుసుకోగలం. మనం సువార్తలను గురించి చర్చించాం, దీన్లో ఒక అవకాశమున్నది. ఐతే పౌలు చెప్పినదానిని వ్యతిరేకించడమంటే విమర్శకుల మాటలను అంగీకరించుటే. పౌలు దీనిలో ప్రత్యక్ష సాక్షి చెట్లు లేకుండా అరణ్యం ఉండదు. సమాధి నుండి లేచిన యేసును కలిశానని పౌలు చెప్పాడు.

ఇక్కడ పేతురు కూడా ఉన్నాడు. యేసు సోదరుడు యాకోబు కూడా ఉన్నాడు. వీరిద్దరికి యేసు కనబడినట్లు పౌలు, మొదటి కొరింథీ 15 లో వ్రాశాడు. గలతీ పత్రిక మొదటి అధ్యాయానికి మొదటి కొరింథీ 15 కు ఉన్న మరొక సంబధమిది. అక్కడ ఉన్న ప్రజలతో మనం వ్యవహరిస్తున్నాము. దీన్ని గురించి పౌలు, పేతురుతో మాట్లాడి అతడి అభిప్రాయాన్ని తెలుసుకోదలచాడని అనుకుంటున్నాను.

సరే, మొదటి ప్రశ్నకు మళ్ళీ వెళదాం పౌలు దీనినంతా కల్పించి చెప్పాడా? లేదని నేనన్నాను. మొదట దానిని వారికే అప్పగించాడు. దాన్ని మరొకరి వద్దనుండి అందుకున్నాడు.

దేనికి సంబంధించిన మొత్తం సంగతుల్ని పరిశీలించే మరొక విధానం అపోస్తలుల కార్యములలోని సిద్ధాంత భాగములను గమనించడు. క్రొత్త నిబంధన రాక ముందు ఆది కాలపు బోధ ఎలాగుండేదని ఒక సువార్తికునడిగితే, మీరు అపోస్తలుల కార్యముల గ్రంధాన్ని చదవండి తెలుస్తుందని చెబుతారు. విమర్శకులు అపోస్తలులు 1-5 వరకు చదవ మంటారు.

ఈ జవాబు ఒకే రకంగా ఉన్నా వివిధ కారణాలకు సంబంధించినది. సువార్తికులు మేము ఈ వచనాలన్నిటినీ నమ్ముతున్నామంటున్నారు. విమర్శకులు అపోస్తలుల కార్యములలో సంప్రదాయానికి, మాత విశ్వాసానికి సంబంధించిన అనేక భాగాల్ని కనుగున్నాను. వారు వీటిని కనుగునడానికి మరొక కారణం ఇది మాత సిద్ధాంతమనేందుకు మరొక సాక్ష్య మేమిటనగా ఆ సిద్ధాంతం చిన్నదిగా ఎంత క్లుప్తంగా ఉంటే, అంత ఎక్కువగా నమ్మదగినదని వారు తలంచారు. కనుక అపోస్తలుల కార్యములలో ఒక చోట పేతురు యూదా నాయకులతో, "మీరు సిలువ వేసిన ఆ యేసునే దేవుడు మృతులలో నుండి లేపినాడని" చెప్పడాని ఊహించుకోగలరు.

బైబిలులో ఈ మాట చాల చిన్నదిగా కనబడుతుంది. ఔనా? యేసు ప్రభువును గురించిన సంగతి. ఆయన కేవలం మానవుడే కాదు మీరాయనను చంపారు, దేవుడు ఆయనను లేపాడు. మనకు సువార్త దొరికింది, పేతురు ఈ మాటచెప్పాడు. ఈ సంగతిని మనం సులభంగా గుర్తించుకోగలము.

మనిషికి కాక దేవునికి లేబడాలంటే ఎలాగుంటుంది? ఇది సువార్త కాదుగాని సువార్తకు సంబంధించిన చాలా ముఖ్యమైన విషయం. అపోస్తలుల కార్యములలో ఇలాంటి మాటలను చూడగలం. 10 వ అధ్యాయంలో పేతురు కొర్నెలికి బోధిస్తున్నాడు. ఆ బోధ ఆశ్చర్యకరమైనది అపోస్తలుల కార్యములు 1- 5; 10 వ అధ్యాయం. 13 వ అధ్యాయములు పౌలు బోధ ఇక్కడ మాత సిద్ధాంతం ఉన్నదని క్రైస్తవులు కూడా నమ్ముతున్నారు. దానిని ఒక సారి పరిశీలించండి. మీరు

దానిని దేనిని కనుగుంటారో చెబుతున్నాను. సువార్త బోధించబడిన ప్రతి చిన్న వచనంలోను, క్రీస్తు దైవత్వాన్ని, మరణాన్ని, పునరుత్తనాన్ని చూడగలం.

ఐతే, ఒక సంగతి, పౌలే దీన్ని రాశాడని ఎవ్వరూ చెప్పలేరు. కనుక ఆది కాలపు బోధ ఇక్కడ క్లుప్తంగా ఉన్నది. అపోస్తలుల కార్యములు తొమ్మిది వరకు పౌలు కనపడడు. అక్కడ ఐదు అధ్యాయములు ఆదికాలపు సంగతులను గురించి, అనే సంగతుల్ని చెబుతున్నాయి. పౌలు అక్కడ లేడు ఐనా, అపోస్తలుల కార్యాలను చూసి, "ఇది మొదటి ప్రాధాన్యత అనగలం. యేసు మరణించడం, పునరుత్తానం, ఆయన యేసు మాత్రమే కాక, ఆయన క్రీస్తు ప్రభువు. ఇది రెండవ ముఖ్యమైన బిరుదు".

కనుక అపోస్తలుల కార్యముల కోణంలో నుంచి చూస్తే, మాత సిద్ధాంతాలను, ఈ చిన్న, క్లుప్తమైన, మనం సువార్త అని చెబుతున్న వేదాంత ప్రకటనను చూడగలము. పౌలు అక్కడ లేనే లేదు. కనుక మనం కేంద్ర సిద్ధాంతమని చెబుతున్న క్రైస్తవ మతంలోని ప్రధానమైన భాగమంటున్న రక్షణను గురించి మరొక కోణంలో చూస్తున్నాం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇక్కడ, డా. హెబెర్ మాస్ వాదిస్తున్న విధానాన్ని ప్రతి క్రైస్తవ విద్యార్థి జాగ్రత్తగా గమనించాలి క్రైస్తవులంగా క్రొత్త నిబంధన పుస్తకాలు ప్రామాణికమైనవని అందరం అంగీకరిస్తున్నాం. ఐతే క్రైస్తవేత్తర ప్రొపెసర్లు స్నేహితులు అంగీకరించరు. అలాగైతే, వారితో మాట్లాడేటప్పుడు మీరు ఏ సాక్ష్యాల్ని చూపించాలి. మీ ప్రొఫెసర్లు మీ స్నేహితులు ఆధునిక పండితులైనట్లయితే, పౌలు రచనలలోని కొన్ని భాగాలను, నాలుగు సువార్తలలోని కొన్ని భాగములను అంగీకరించవచ్చునని చెబుతారు. అవి దైవావేశము వలన కలుగక పోయినా చరిత్ర సత్యాలేనంటారు. వారు దానినంగీకరిస్తే ఆ భాగాలను వాడుకుందాం. ఎందుకంటే, యేసు ఈ లోకంలో జీవించి దేవుడనని చెప్పుకుని, సిలువ శిక్ష వేయబడి మరణించి, తిరిగి లేచాడనే చరిత్ర సత్యాలను అది వెల్లడిస్తున్నది. ఈ చరిత్ర ఆధారాలను మనం నిర్లక్ష్యం చేయలేము. విమర్శక పండితులందరు అంగీకరిస్తున్నా ఈ విషయాలకు సంబంధించిన ఈ వాక్య భాగాలను తెలుపమని మీరు అడగవచ్చు. డా, హెబెర్ మాస్ వివరిస్తాడు- వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** మనం దొడ్డి తలుపులోంచి లోనికి వచ్చాము బలమైన సాక్ష్యాదారాలతో మనం ప్రారంభించుకున్నాం. మొదటి కొరింధీ 15 అందరూ ఒప్పుకున్న పౌలు పత్రికలు. మనం వెనుకకు కదిలిపోయాం, పౌలు కనుల గుండా పేతురు యాకోబులను కొద్దిగా పరిశీలించాం. గలతీ 1 అపోస్తలుల కార్యములు పుస్తకంలోని కొన్ని ఆశ్చర్యకరమైన సంగతుల్ని కూడా గమనించాం. ఈ మాటచెప్పిన తరువాత, సువార్తలలో ఎలాంటి విలువా లేదని విమర్శక సమాజం ఎందుకు చెబుతున్న దంటారు? విమర్శక సమాజ మనగా నా ఉద్దేశం వామపక్షం. లోకంలో మధ్యరక సమాజం ఒకటున్నది. దానిలో అధిక పఖ్యాతిపొందిన పండితులున్నారు. వీరు ప్రధాన విమర్శకులమని చెప్పుకుంటున్న వామపక్షం వారితో, సగం అంశాలలో కూడా ఏకాభిప్రాయానికి రాలేక పోతున్నారు.

మీరు సువార్తలను పరిశీలించినప్పుడు, అందులో ఒకే సందేశముంటుందా లేదా? ఐతే దానికంటే ముందు మీకొక సంగతి చెప్పాలని అనుకుంటున్నాను, సువార్తలకు ముందే మొదటి కొరింథీ వచ్చింది, 15వ అధ్యాయం పునరుత్థానాన్ని గురించి తెలిపిందని చెప్పగలం. కనుక, సువార్తలు దాని తరువాతనే వచ్చాయి. కనుక ఇక్కడ బండికి ముందు గుఱ్ఱం నిలిచి ఉన్నదని అనవచ్చును. పౌలు ముందే చెప్పిన ఈ సంగతిని అపోస్తలుల కార్యములలో వ్రాయబడింది. పౌలు వ్రాసిన మొదటి పుస్తకాలలోనే ఉన్న ఈ సంగతులను మీరు ఎందుకు అంగీకరించడం లేదు?

మీరు యేసును గమనిస్తే సువార్తలలో ఒక సంగతి తెలుస్తుంది. అదే సువార్త ప్రకటన. పౌలు ఇక్కడ అనుభవ శూన్యులతోను, యేసు క్రీస్తును గురించి తెలియని వారితోను వ్యవహరించడం లేదు. అతడు పేతురుతో మాట్లాడాడు. యేసు సోదరుడు యాకోబుతో మాట్లాడాడు. ఆ తరువాతి అధ్యాయంలో అతడు మరల యెరూషలేముకు వచ్చాడు. అదే ఇరువురు, పేతురు యాకోబులు ఎక్కడున్నారు. అపోస్తలుడు యోహాను అక్కడ ఉన్నాడు. కనుక పౌలుకు సంబంధాలున్నాయి.

యేసు క్రీస్తును సువార్తల్ని మనం గమనించినప్పుడు, పౌలు క్రీస్తు దేవుడని కల్పించి చెప్పలేదని గ్రహిస్తాము. అపోస్తలుల కార్యములలో క్లుప్తంగా ఈ సంగతులు వ్రాయబడినాయి గాని , వీటిని సువార్తలలో కూడా చూడగలం. యేసు దేవుడని చెప్పడానికి ఆధారంగా, ఆయనే తాను మనుష్య కుమారుడనని, దేవుని కుమారుడనని చెప్పుకున్న సందర్భాల్ని చూడగలం. దేవుని కుమారుడనగా దేవుడేనని మనం సహజంగా తలుస్తుంటాము. మనుష్యకుమాడనే మాట మరియ సుతుడనుద్దేశించి చెప్పబడలేదని ప్రజలు గుర్తించారు. మనుష్య కుమారుడనగా మానవుని కుమారుడు కాదు, మనుష్యకుమారుడు - పలువురు పండితుల అభిప్రాయాల్ని క్రోడీకరిస్తే తనకు దానియేలు 7:13,14 తెలుసునని యేసు చూపించాడు, మనుష్యకుమారుని పోలిన యొకడు వచ్చి ఆ మహా వృద్ధుని సన్నిధిని ప్రవేశించెనని వచనం, యేసు క్రీస్తు కాలంలో, లేఖనాలతో ఎలాంటి సంబంధం లేని కొన్ని యోదా గ్రంధాలలో ఈ ఆలోచనకు సంబంధించిన సంగతులు వ్రాయబడినాయి.

మనుష్య కుమారుడు మామూలు మనిషిలా ఉండవచ్చునని పౌలు పాఠకులకు తలుసు ఆయన యెహెజ్కేలు గ్రంధంలో ప్రవక్తలో ఉండవచ్చు. ఆ మహావృద్ధుని సన్నిధిలోనుండి వచ్చే మనుష్య కుమారుడు కావచ్చును. ఆది నుండి ఉన్న ఈ దైవ స్వరూపుడు ప్రవక్తను పోలిన వాడు దేవుని రాజ్య స్థాపకుడు. యేసు తాను ఎవరినని చెప్పుకుంటున్నాడు? సువార్తలలో యేసు మనుష్య కుమారుడనని చెప్పుకున్నాడు. కనీసం రెండుసార్లు - ఒకసారి మార్కు పద్నాల్గవ అధ్యాయంలో, దానియేలు గ్రంథములోని వ్యక్తి తానేనని చెప్పాడు. ప్రధాన యాజకుడు పరమాత్ముని కుమారుడవు నీవేనా అని ఆయనను అడిగాడు. యేసు ఏమి చెప్పాడో గమనించండి "నీవు క్రీస్తువా? దేవుని కుమారుడవా? అంటే అందుకు యేసు ఔను నేనే అన్నాడు. దేవుని కుమారుడవా? అనే ప్రశ్నకు మనుష్య కుమారుడనన్నాడు. నేను క్రీస్తును దేవుని కుమారుడును. తీర్పు దినాన మనుష్య కుమారుడు మేఘరూరుడై వచ్చుట మీరు చూతురన్నాడు". ప్రధాన

యాజకుడు, యేసు దేవుని దూషిస్తున్నారని నేరం మోపాడు. వస్త్రాల్ని చింపుకున్నాడు. "మనకిక సాక్షులతో పనిలేదు అందరూ ఇంటికి వెళ్ళవచ్చునన్నాడు".

ఎందుకలా చెప్పాడు? మార్కు పద్నాలుగులో యేసు, ఔను నేనే, నేను దేవుని కుమారుడును అన్నాడు. తర్వాత మనుష్య కుమారుడు మేఘారూరుడై వచ్చుట మీరు చూతురన్నాడు. మొదటిగా, ఈ వచనం దానియేలు 7:13,14. లో ఉన్నది - మనుష్య కుమారుడు, మహా వృద్ధుని వద్దకు వచ్చి, దేవుని రాజ్యాన్ని స్థాపిస్తాడని ఆ వచనమన్నది. రెండవదిగా, మేఘారూరుడై వస్తాడనే నిగూఢమైన మాటను చెబుతున్నాడు. దేవుని గురించి సూచించడానికి ఈ మాట బైబిల్లో పలుమార్లు వాడబడింది. యేసు ఔను నేనే అన్నాడు. తాను మనుష్య కుమారుడనని మొదట చెప్పాడు. ఈ మాట కోసమే ఎదురు చూస్తున్న ప్రధాన యాజకుడు, "ఇక సాక్షులతో పనిలేదు. మీరు ఇంటికి వెళ్లవచ్చును" అన్నాడు.

కనుక, యేసు తాను దేవుని కుమారుడనని, మనుష్య కుమారుడనని చెప్పుకుంటున్నట్లైతే, యేసు క్రీస్తు దేవుడని, పౌలు తరువాత ఎందుకు చెబుతున్నాడు? సువార్తలలో దీన్ని చూడగలం. అపోస్తులుల కార్యములలోని చిన్న వచనాల్లో దేనిని చూడగలం. మొదటి కొరింథీ 15 లో దీన్ని చూడగలం. క్రీస్తు దేవుడని ఇది ఖశ్చితంగా ఇది నిరూపిస్తుంది. మరిచిపోకండి, క్రీస్తు మృతులలో నుండి లేచినట్లైతే దేవుడిక్కడ ఏమైనా చెబుతున్నాడా అని మీరు ప్రశ్నించాలి. సాంప్రదాయకంగా క్రైస్తవులు అందరు, క్రొత్త నిబంధన గ్రంధములో కూడా, దేవుడు క్రీస్తును లేపడం వలన ఆయన సందేశం ధ్రువీకరించ బడిందంటున్నారు. యేసు తాను దేవుడనని చెప్పుకుంటే, అది నిజంగానే దైవదూషణౌతుంది. కనుక దేవుడే క్రీస్తును లేపి ఆయనను అంగీకరిస్తున్నాడు. పేతురు, అపోస్తులుల కార్యములలో దీన్నే చెప్పాడు. పౌలు, అపోస్తులుల కార్యములలో దీన్నే చెప్పాడు రోమా మొదటి అధ్యాయములో పౌలు దీన్నే చెప్పాడు. పునరుత్థానం చాలా ముఖ్యమైన అంశం, పౌలు చెప్పినట్లు దానికి పెద్ద పీట వెయ్యవలసిందే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, జీసస్ సెమినార్ సంస్థ పండితులు డా. హెబెర్ మాస్ చెబుతున్న సంగతులను చెబుతుంటే వారిప్పుడు ఎలా స్పందిస్తారు? ఆయన చెబుతున్నాడు, వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** ఈ కార్యక్రమంలో, క్రీ. శ. 57 నుండి క్రీ. శ . 30 కి వెనుకకు వెళ్లిన పౌలు యొక్క కాలాన్ని గురించి పరిశీలిస్తున్నాము. ఇప్పుడు దాన్ని ఐదు సంవత్సరాలకు కుదించాం. పౌలు, సువార్తను గురించి, పేతురుతోను, యాకోబుతోను మాట్లాడాడని నేను చెప్పాను. ఆ తర్వాత అపోస్తులుల కార్యాలలో ఉన్న పురాతన సాంప్రదాయాల్ని గురించి చర్చించాం. ఇలాంటి అంశాలే సువార్తలలో కూడా వ్రాయబడ్డాయన్నాను. ఇప్పుడే చెబుతున్నాను. విమర్శకులిప్పుడేమంటారో చెబుతున్నాను. హెబెర్ మాస్ సువార్తను నాశనం చేస్తున్నాడంటారు. యేసు ఇలా చెప్పాడని సువార్తల్లో వ్రాయబడినందున, నిజంగానే చెప్పాడంటున్నాడు. యేసు దేవుడని చెప్పడం కన్నా వెర్రితనం మరొకటుంటుందా? రోమా పత్రిక చూడండి.

చూడండి, దీని తర్వాతి కార్యక్రమంలో మనం చర్చించ వలసిన ప్రశ్న ఏమిటనగా, యేసు, దేవుని కుమారుడనని, మనుష్య కుమారుడని చెప్పాడని ఎలా నమ్మడం? ఇప్పుడు, దాదాపు మధ్య భాగానికి వస్తున్నాం. దీన్లో, యేసును నమ్మినట్లైతే, క్రీస్తే దేవుడని చెబుతున్న బోధకు రచయిత అపోస్తలుడు పౌలు కాదు.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్:

JAshow.org